బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా స్వామికుమార్ గౌడ్

స్వామి గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్

ఎల్బీనగర్, డిసెంబర్ 21: బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చింతకింది స్వామికుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ స్వామి కుమార్ గౌడ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామి కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థుల సమస్యలపై జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ న్యాయకత్వంలో పనిచేస్తామన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

కందుకూరు, డిసెంబర్ 21 : ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. మండలపరిధిలోని గూడూరు గేటు వద్ద శ్రీశైలం, హైదరాబాద్ జాతీయ రహదారిలో ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో కొనసాగుతున్న ప్రభుత్వ సాంఘిక గురుకుల బాలికల పాఠశాలలో యశోద దవాఖాన డాక్టర్ల బృందం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్‌మిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన చెకోలేకార్ లక్ష్మి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న రెడ్డి సంఘం రాష్ట్ర కన్వీనర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దూరి వెంకటేశ్వర్‌రెడ్డి –మలక్‌పేట, డిసెంబర్ 21

గాడి తప్పిన పాలన

- గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తం
- పట్టించుకోని ప్రత్యేక అధికారులు

హైదరాబాదు, శ్రీశైలం రహదారిపై పేరుకుపోయిన మురుగు నీరు

కందుకూరు, డిసెంబర్ 21 : ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది. వారికి కేటాయించిన గ్రామాలకు చుట్టపు చూపుగా వచ్చి వెలుతున్నారు. సమస్యల గురించి అసలు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రోడ్లపైన్నే మురుగు నీరు పారుతుంది. దీంతో గ్రామాల్లో పాలన అదుపు తప్పందని చెబుతున్నారు. మురుగు నీరు రహదారుల వెంట పారుతుండటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. దోమలతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీల పాలక వర్గం కాలపరిమితి ముగిసి 10 నెలలు గడుస్తుండటంతో సర్పంచ్‌లు లేకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి.నాటి నుంచి పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన మొదలు కావడంతో సమస్యలు వస్తున్నాయి. వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రతి నిత్యం అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు జాతీయ రహదారిలో వెళ్తుంటారు. అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని అంటున్నారు. ప్రధానంగా గ్రామాల్లో డ్రైనేజీ సమస్యతో పాటు ఇండ్ల చుట్టూ పక్కల అధ్వానంగా తయారైందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాలనపై దృష్టిపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

పట్టించుకోవడం లేదు

గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు పట్టించుకోవడం లేదు. మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన పల్లె ప్రగతితో గ్రామాలు శుభ్రంగా ఉండేవి. ఈ ప్రభుత్వంలో పాలన గాడి తప్పింది. అధికారులు చుట్టపు చూపుగా వచ్చి పంచాయతీ కార్యాలయంలో సేదతీరి వెళుతున్నారు.

–సామ ప్రకాశ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్

కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

సైదాబాద్, డిసెంబర్ 21 : మలక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో విద్యార్థులు తమ ఆట-పాటలతో నృత్యాలు చేసి సందడి చేశారు. ఈ కార్యక్రమానికి అక్బర్‌బాగ్ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్, సైదాబాద్ మండల ఉప విద్యాశాఖ అధికారి తిరునగరి రాధాకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, హిమాయత్‌నగర్ మండల ఉప విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి, డిప్యూటీ ఐఓఎస్ వరప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని బాగా చదువుకొని బంగారు జీవితానికి బాటలు వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అతిథులు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యారుర్థు తదితరులు పాల్గొన్నారు.

తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

కందుకూరు, డిసెంబర్ 21 : మండలంలోని వివిధ గ్రామాలను నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కలెక్టర్ నారాయణరెడ్డికి లెటర్ రాసినట్లు శనివారం ఆమె తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజల సౌలభ్యం కోసం 500 జనాభా ఉన్న తండాలను, గూడాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో మండలంలో 35 గ్రామ పంచాయతీలు ఏర్పాటైనట్లు వెల్లడించారు. ప్రస్తుతం కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గఫూర్‌నగర్, గుమ్మడవెల్లి పంచాయతీ పరిధిలోని గుమ్మడవెల్లి తండా, నేదునూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మాన్యగూడ, ఆకుల మైలారం పంచాయతీ పరిధిలోని మాలగూడ, పోతుబండ తండా గ్రామాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించాలని కోరారు. దీంతో గ్రామాల్లో పాలన సౌలభ్యంగా ఉంటుందని వివరించారు.ఆయా గ్రామాల ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేయాలని కోరారు.

నాదర్‌గుల్‌లో ప్రభుత్వ భూమి కబ్జాకు కుట్ర

తహసీల్దార్ ఇంద్రాదేవికి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శంకర్, వీరకర్ణారెడ్డి

బడంగ్‌పేట, డిసెంబర్21: బాలాపూర్ మండలం నాదర్‌గుల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 92లో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని గుర్రంగూడ కార్పొరేటర్ దడిగ శంకర్ శనివారం బాలాపూర్ తహసీల్దార్ ఇంద్రా దేవికి వినతి పత్రం అందజేశారు. అల్మాస్‌గూడ రెవెన్యూ పరిధి నాదర్‌గుల్ రెవెన్యూ పరిధి సరిహద్దులను గుర్తించాలని తహసీల్దార్‌ను కోరారు. అల్మాస్‌గూడ, నాదర్ గుల్ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమిని కాజేయడానికి తప్పుడు డాక్యుమెంట్లు సృష్టిస్తున్నారని ఆయన వివరించారు. గతంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి పెట్టిన హద్దు రాళ్లను తొలగించారని తెలిపారు. మరోసారి రెండు రెవెన్యూ గ్రామాల సరిహద్దు భూమిని సర్వే చేసి సరిహద్దులను గుర్తించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. నాదర్‌గుల్ రెవెన్యూ సరిధిలోని సర్వే నంబర్ 92లో ఎవరైనా ఆక్రమణ చేసినట్లు అధికారుల విచారణలో తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. నాదర్‌గుల్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 82లో ఉన్న భూమి గుర్రం గూడ రైతులకు సంబంధించిందని పేర్కొన్నారు. ఆక్రమణ దారులకు కాకుండా గుర్రం గూడ రైతులకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వీరకర్ణారెడ్డి ఉన్నారు.

నిజ జీవితానికి గణితం ఎంతో కీలకం

నమూనాలను పరిశీలిస్తున్న శ్రీత్రివేణి స్కూల్స్ డైరెక్టర్, కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి

సైదాబాద్, డిసెంబర్ 21 : నిజ జీవితంలో గణితశాస్త్రం ఎంతో ఉపయోగ పడుతుందని, గణిత శాస్త్రంపై విద్యార్థుల్లో అభిరుచిని పెంపొందించడానికి కృషి చేస్తున్నామని శ్రీత్రివేణి స్కూల్స్ డైరెక్టర్, కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని శనివారం చంపాపేటలోని శ్రీత్రివేణి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణిత శాస్త్ర ప్రదర్శనలో 159 గణిత శాస్త్ర నమూనాలను, చార్టుల రూపంలో విద్యార్థులు తమ నైపుణ్యంతో తయారు చేసి చక్కగా ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శనలో మ్యాజిక్ నంబర్, మైండ్ గేమ్, రియల్ నంబర్స్, ఈజీ టు మల్టీప్లే, థియరీ ఆఫ్ అంగ్లార్, మైండ్ రైవైండింగ్, మ్యాజిక్ స్కార్, క్విజ్‌బోర్డు, స్టాటిస్టిక్స్ వంటి అనేక అంశాలకు సంబంధించిన గణితశాస్త్ర నమూనాలను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నారు. ప్రిన్సిపాల్ శారద, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీలను బలోపేతం చేస్తాం

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో మార్కెట్‌కమిటీ చైర్మన్ చెకోలేకార్ లక్ష్మి, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మార్కెట్ ఉప సంచాలకుడు దామోదర్, వేదికపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

మలక్‌పేట, డిసెంబర్ 21: వ్యవసాయ మార్కెట్లను అభివృద్ధి చేసేందుకు మార్కెట్ కమిటీలను బలోపేతం చేయనున్నట్లు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మలక్‌పేట మహబూబ్ మ్యాన్షన్ మార్కెట్లో నిర్వహించిన హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో మార్కెట్ ఉన్నతశ్రేణి కార్యదర్శి దామోదర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ చెకోలేకార్ లక్ష్మి, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, డైరెక్టర్లు నేలపాటి రామారావు, పన్నాల రాజేందర్‌రెడ్డి, మహ్మద్ షకిల్, ప్రత్యూష, బుద్ధ సత్యనారాయణ, సాయిరాం, మస్రత్ సుల్తానా, పాశం అశోక్‌గౌడ్, శివాజీ, కిషన్ సింగ్, దుగ్గ జగదీశ్, మాదారం కృష్ణలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకుంటూనే అన్ని విధాల ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ ఔటర్ రింగ్‌రోడ్డు పక్కకు తరలించే విషయంలో మార్కెట్ పాలకవర్గ సభ్యులు, ట్రేడర్లతో త్వరలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ వరకు మార్కెట్ ఆదాయం రూ. 9 కోట్లు వచ్చిందని, మార్కెట్లో మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ చెకోలేకార్ లక్ష్మి, వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకార్ శ్రీనివాస్ మాట్లాడుతూ మార్కెట్లో రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తూనే మార్కెట్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, మార్కెట్ ఉప సంచాలకులు దామోదర్, గ్రేడ్-1 కార్యదర్శి చిలక నర్సింహారెడ్డి, టీసీఏటీ అధ్యక్షుడు చేగూరి వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు దేవర రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి బట్కిరి వివేకానంద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు చెకోలేకార్ శ్రీనివాస్, బొల్లు కిషన్, మాజీ డైరెక్టర్ వంజరి వినోద్, ట్రేడర్లు, కమీషన్ ఏజెంట్లు పాల్గొన్నారు.

అయ్యప్ప మహాపడిపూజ

కాచిగూడ,డిసెంబర్ 21: ధాత్రిక్ వేణు మాధవ్ గురుస్వామి ఆధ్వర్యంలో రామంతాపూర్‌లోని బ్రహ్మంగారి దేవాలయంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ధాత్రిక్ వేణుమాధవ్ గురుస్వామి అయ్యప్పస్వాములకు అల్పాహారం, భిక్షను కొనసాగిస్తున్నట్లు అయ్యప్పస్వాములు వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు కాలేరు రాజు, వెంకులు, శ్రీను స్వామి, వంజరి, భాస్కర్‌రెడ్డిస్వామి, అయ్యప్పస్వాములు హాజరయ్యారు.

పుట్‌పాత్ ఆక్రమణలు తొలగింపు

సైదాబాద్, డిసెంబర్ 21 : సైదాబాద్‌లో పుట్‌పాత్ ఆక్రమణలను సంతోష్‌నగర్ ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. సైదాబాద్ డీసీపీ ఆఫీస్ నుంచి సైదాబాద్ బ్యాంక్ కాలనీ చౌరస్తా వరకు ఇరువైపులా పుట్‌పాత్‌ను ఆక్రమించిన డబ్బాలను తొలగించారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా పుట్‌పాత్‌లపై ఇష్టానుసారంగా పెట్టుకొన్న టీ స్టాళ్లను, జ్యూస్ బండ్లు, మిర్చి, టిఫిన్ బండ్లను తొలగించారు. పొట్ట కూటి కోసం చిరు వ్యాపారం చేసుకొని జీవిస్తున్న వారిపై పోలీసులు తమ ప్రతాపం చూపడటం భావ్యం కాదని బాధితులకు మొరపెట్టుకున్నారు. రోడ్లపై ఇష్టానుసారంగా రోడ్లను ఆక్రమించి, ఇబ్బందికరంగా మారిన వాటిని తొలగించాలని స్థానికుల ఫిర్యాదు మేరకు ఆక్రమణలను తొలగిస్తున్నామని సంతోష్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నరసింహ నాయక్ తెలిపారు.

PUBLIC NOTICE

The General Public is hereby informed that my client Mr. Rakeesh Punna & Srikanth Chelamela filed the Suit for Specific Performance of Contract, Declaration and Consequential injunction bearing OS No. 244/2024 on the file of the Hon'ble XII Addl. District Judge, R.R. District at L.B. Nagar, in respect of the property Plot No. 72 in Sy.No. 84 adm. 200 Sq.yds. Semi- finished Ground + Two Floors, situated at Badangpet (V), Saroornagar (M), R.R. District, T.S. Presently Balapur Mandal, T.S. under Badangpet Municipal Corporation against 1. Mr. Ganji Ravi Kumar, 2. Pandem Kalpana, W/o. T.Ram Krishna Reddy. My clients reliably learnt that Smt. Pandem Kalpana, W/o. T.Ram Krishna Reddy is trying to sell the said property by suppressing the fact of pendency of the said suit.

Therefore, my clients are hereby inform that not to enter into any transaction in respect of the aforesaid property, inspite of this notice if anybody he, she or they enter into any transaction they may do so at their own risk, my clients shall not be held responsible.

Sd/- MOHAMMED SHUJAUDDIN,
Advocate
16-7-311/2, Opp. Sahifa Masjid,
Azampura, Hyderabad, T.S- 500 024,
Cell: 90000 07006.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT : KUSHAIGUDA
O.S.NO. 882 OF 2022
BETWEEN:
SMT. USHA DEVI BALDWA & Others ...PLAINTIFF
AND
SRI P.BAL REDDY & Others ...DEFENDANTS
TO
9. SMT. TAJUNNISSA BEGUM, W/o. Shaik Pentu Saheb, Aged about 71 Years, Occ: Housewife, R/o. H.No. 13-115, P & T Colony, Near Dilsukhnagar Bus Stop, Hyderabad-500 060.

NOTICE

The Plaintiff herein had filed the Suit for Declaration and Consequential Injunction against the Defendants. The Hon'ble Court had ordered for publication of this Notice for appearance of Defendant No.9 and the matter is posted to 02.01.2025. Therefore, you may appear before the Hon'ble Principal District Judge, Medchal-Malkajgiri District at Kushaiguda on 02.01.2025 at 10:30 A.M. either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of Law.
Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
For M/s RESU LAW OFFICE,
Advocates.

IN THE COURT OF HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT : HYDERABAD
O.S. No. 5170 OF 2024
Between:
Smt. Sadiqunnisa Fareesa, W/o. Mohd. Akberuddin Siddiqui, Aged about 73 Years, Occ: Housewife, R/o. 17-9-158, Flat No. G6 Firasath Residency, Kurmaguda, Saidabad, VTC: Saidabad, Hyderabad, T.S. ...Plaintiff/Petitioner
And
1. The Tahsildar, MRO, Saidabad, Hyderabad.
2. All Concerned ...Defendants
To
All Concerned

This is to inform the General Public that the plaintiff have filed the above suit for declaration to declare him as legal heir of deceased **Late Mohd. Akberuddin Siddiqui.** The said suit is posted on 08-01-2025 at 10.30 A.M. If anybody has any objections, kindly appear before the above Hon'ble XIX Junior Civil Judge Court, Hyderabad on 08-01-2025 at 10.30 A.M., either in person or through advocate, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE COURT //
Sd/- P.PRADEEP KUMAR & HARI PRASAD, Advocate's
Flat No. 803,
8th Floor Raghav Ratna Towers,
Abids, Hyderabad (T.S)-01,
Ph.No. 7777934793.

PUBLIC NOTICE

General Public is hereby informed that our client **Mr. SYED SUFIYAN AHMED** S/o. SYED SIRAJ AHMED, R/o. H.No. **17-1-375/27/A/4/1**, Khalander Nagar, Santosh Nagar, Hyd, T.G., have intending to purchase the House bearing Municipal No. **17-1-376/H/A/21**, PTIN No. 1041717262, HIG-A, **Phase-III, House No.21**, adm. **290.87 Square Yards** situated at New Santosh Nagar colony, Hyd., T.G., from its lawful owner **Dr. KATIKANENI SAI PRASAD RAO** S/o. Late Sri K. PURSHOTHAM RAO, R/o. H.No.21/HIG-A, Phase-3, New Santosh Nagar Colony, Hyderabad, T.G., rep. By GPA Holder Smt. K. Vimala Devi W/o. R. Shyam Sundar Rao, R/o. Flat No. 310, Pruthvi, My Home Nawadweepa, Madhapur, Hyderabad, and paid substantial amount.

If any Person/s have got any Right, Title or Interest in Respect of the above said property may contact the Undersigned with all Documents Within (7) Days from the date of this PUBLICATION, failing which our Client shall conclude the transaction by getting a Registered Sale Deed in his favor or his Nominees and no claim/s whatsoever shall be entertained thereafter.

Sd/- **MOHAMMED RIYAZAT ALI**
Advocate
OFFICE AT: 17-1-182/23/1/C, CRIDA Road, Santosh Nagar, Hyderabad – 500059, Telangana State.
Cell: 9985859134 & 9032312111

పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన

విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

మన్సూరాబాద్, డిసెంబర్ 21: విద్యార్థులు ప్రతి రోజు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు బత్తుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి జైపురికాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లులు వివిధ రకాలైన ఆహార పదార్థాలను తీసుకువచ్చి ప్రదర్శించారు. ఆహార పదార్థాల్లో ఉండే పోషకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలకు ఇచ్చే ఆహారంలో మొలకెత్తిన గింజలు, ఎండిన పండ్లు, ఆకు కూరలు, పాలు మొదలైనవి ఇవ్వాలన్నారు. అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు అనంతరెడ్డి, మేరీ బ్యూల, రమాదేవి, సుధారాణి, లలిత పాల్గొన్నారు.

నేడు సేవాలాల్ బంజారా సంఘం వార్షికోత్సవ మహాసభ

బంజారా సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి

సైదాబాద్, డిసెంబర్ 21 : సేవాలాల్ బంజారా సంఘం 10వ వార్షికోత్సవ మహాసభను ఆదివారం ఉదయం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించునున్నట్లు సేవాలాల్ బంజారా సంఘం మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సక్రిబాయి తెలిపారు. శనివారం సైదాబాద్ సింగరేణికాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల హక్కులను, రిజర్వేషన్లు, బంజారా భాషా లిపిని గుర్తించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కొర్ర మోతీలాల్ నాయక్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల నుంచి పెద్ద ఎత్తున గిరిజన మహిళలు బంజారా వేషధారణలో సభకు తరలిరావాలన్నారు. గిరిజనుల న్యాయమైన డిమాండ్ల సాధనకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకోసం ప్రతి బంజారా బిడ్డ మహాసభకు భారీగా తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సేవాలాల్ బంజారా సంఘం మహిళా విభాగం నేతలు శాంతిబాయి, సరిత బాయి, సుశీల బాయి, వల్లి బాయి, దేవి బాయి, అలివేలు బాయి, శారదాబాయి, సరోజ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

అష్టదశ సోపానాలు-3 పుస్తకం ఆవిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న పల్లె మహేశ్ గౌడ్, శివకుమార్ గౌడ్

ఎల్బీనగర్, డిసెంబర్ 21: అయ్యప్పను ఆరాధిస్తే కష్టాలు తొలగిపోతాయని గురుస్వామి పల్లె మహేశ్ గౌడ్ అన్నారు. అయ్యప్ప స్వామి పూజా విధానం, భక్తి గీతాలతో కూడిన అయ్యప్ప స్వామి అష్టదశ సోపానాలు-3 పుస్తకం మూడో ముద్రణను మహేశ్ గౌడ్ గురుస్వామి చెరుకు శివకుమార్ గౌడ్‌తో కలిసి నాగోలులో ఆవిష్కరించారు. నాగోలు ఎస్సీ బస్తీ కమ్యూనిటీ హాల్‌లో ఎంకే సౌండ్స్ జంగయ్య గురుస్వామి సన్నిధానంలో నిర్వహించిన పూజ ఇరుముడి కార్యక్రమంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ అష్టదశ సోపానాలు ముడో ముద్రణను తీసుకుని రావడం పై సంతోషం వ్యక్తం చేశారు. శివకుమార్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వాములు పూజలను సరళంగా అర్థమయ్యే విధంగా పుస్తక రూపంలో తేవడం మంచి పరిణామమన్నారు. అయ్యప్ప గురుస్వాములు మెండు వెంకటరెడ్డి గురుస్వామి, ఎంకే సౌండ్స్ జంగయ్య గురుస్వామి, పల్లె నర్సింహాగౌడ్ గురుస్వామి, మెట్టు మురళి, కందికంటి సాయి, మురళి, కొమ్ము శ్రీశైలం, శ్రీనివాస్, స్మికేందర్, డప్పు తిరుమలేశ్, సత్యనారాయణ , నర్సింగ్ , శ్రీకాంత్ పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ట్రోఫీ అందుకున్న విద్యార్థులు

ఆర్కేపురం, డిసెంబర్ 21 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని హయత్‌నగర్ సీఐ నాగరాజుగౌడ్ అన్నారు. ఎల్బీనగర్ జోన్‌లోని భాష్యం 7 బ్రాంచ్‌ల విద్యార్థులకు మూడు రోజుల పాటు క్రికెట్ పోటీలను బీఎస్ఆర్ క్రీడా మైదానంలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలకు సీఐ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జూనియర్, సీనియర్ విభాగంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఆర్కేపురం డివిజన్ భాష్యం విద్యార్థులు సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి, జూనియర్ విభాగంలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. విద్యార్థులకు జడ్ఈవో అంకమ్మరావు బహుమతులు అందజేసి అభినందించారు. ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు.

ట్రాఫిక్‌ను నియంత్రించాలి

ట్రాఫిక్‌ను నియంత్రించాలని సీఐకి వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

ఆర్కేపురం, డిసెంబర్ 21 : సరూర్‌నగర్ పోస్టాఫీసు చౌరస్తా వద్ద ట్రాఫిక్‌ను నియంత్రించాలని కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్ ట్రాఫిక్ సీఐని శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గాంధీ బొమ్మ చౌరస్తా ప్రాంతంలో నిత్యం ట్రాఫిక్ జామ్ కావడం వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అక్కడ రోడ్డు విస్తరణ జరిగే వరకు ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా డాక్టర్స్ కాలనీ నుంచి నరసింహపురి కాలనీ, కొత్త పేట చౌరస్తా వరకు పుట్‌పాత్‌లపై వ్యాపారం చేసే వారిని నియం త్రించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు.